జాయింట్ కమిషనర్‌గా.. జోయల్ డేవిస్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 24(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ సిటీ పోలీస్ ట్రాఫిక్ విభాగం జాయింట్ కమిషనర్‌గా జోయల్‌డేవిస్ సోమవారం పదవీబాధ్యతలు స్వీకరించారు. 2010 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన జోయల్‌డేవిస్ సైబరాబాద్ ట్రాఫిక్ విభాగం జాయింట్ కమిషనర్‌గా వ్యవహరించగా ఐపీఎస్ బదిలీలలో డేవిస్‌ను హైదరాబాద్ ట్రాఫిక్‌కు బదిలీ చేశారు. ఈనేపథ్యంలో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానని జోయల్ డేవిస్ తెలిపారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న జోయల్ డేవిస్

సైబరాబాద్ జాయింట్ సీపీగా గజరావు భూపాల్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ): సైబరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్)గా గజరావు భూపాల్ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న జోయల్ డేవిస్ హైదరాబాద్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో గజరావు భూపాల్‌కు పోస్టింగ్ కల్పించారు. ఈ మేరకు ఆయన సోమవారం జోయల్ నుంచి బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం ఆయన సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాయింట్ సీపీ గజరావు భూపాల్ మాట్లాడుతూ సైబరాబాద్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ, మెరుగైన ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌కు కృషిచేస్తానని తెలిపారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న గజరావు భూపాల్

విధులపై అవగాహన

విధినిర్వహణలో ప్రజలతో ఎలా మెలగాలన్న అంశాలపై సోమవారం గుడిమల్కాపూర్‌లోని కింగ్స్ ప్లాజా ఫంక్షన్‌హాల్‌లో సౌత్ వెస్ట్ జోన్ పరిధిలోని పోలీసులకు అవగాహన శిబిరం నిర్వహించారు. జోన్ డిసిపి చంద్రమోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో జోన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్‌ల స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ...వారికి విధి నిర్వహణలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలతో ఎలా మెలగాలి? అనే అంశాలపై డీసీపీ చంద్రమోహన్ వివరించారు. అనంతరం డ్రిల్ కిట్స్ పరిశీలించి స్టేషన్లలో ఎలాంటి సదుపాయాల కొరత లేకుండా చూడాలని చంద్రమోహన్ చెప్పారు.

–సిటీబ్యూరో, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ):

వృద్ధుడి డిజిటల్ అరెస్టు కేసులో.. సైబర్ ముఠా అరెస్టు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ): ముంబై సైబర్ క్రైమ్ పోలీసులమని చెప్పి మనీలాండరింగ్ కేసు నమోదు చేస్తున్నామని బెదిరించి 82 ఏండ్ల రిటైర్డ్ ఇంజనీరును బెదిరించి డిజిటల్ అరెస్టు చేసి 1.38 కోట్లు దోచుకున్న కేసులో సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఓ ముఠాను అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్ నేరగాళ్లతో సంబంధమున్న వ్యక్తుల బ్యాంకు ఖాతాలను పరిశీలించారు. అయితే ఈ కేసులో సైబర్ నేరగాళ్లు చెప్పినట్టుగా బాధితుడు తమిళనాడుకు చెందిన గోకుల్ మారుచలమూర్తి అనే వ్యక్తికి చెందిన బ్యాంకు ఖాతాలో 9.6 లక్షలు డిపాజిట్ చేసినట్లు తేలింది. దీంతో పోలీసులు గోకుల్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. తన బ్యాంకు ఖాతా, చెక్‌బుక్, ఏటీఎం కార్డు అన్ని సంతకాలు చేసి కమిషన్ పద్ధతిలో తమిళనాడుకు చెందిన జఫర్ షరీఫ్, షారుక్ ఖాన్‌లకు అందించానంటూ వెల్లడించాడు. దీంతో పోలీసులు ఆ ఇద్దరిని కూడా అదుపులోకి తీసుకొని విచారించడంతో అమాయకుల వద్ద నుంచి బ్యాంకు ఖాతాలు తీసుకొని దోచుకున్న సొమ్మును కమిషన్ పద్ధతిలో సైబర్ నేరగాళ్లకు అందిస్తున్నట్టు వెల్లడయ్యింది. నకిలీ పత్రాలతో సోషల్‌మీడియా అకౌంట్స్, వాట్సాప్, టెలిగ్రామ్‌ల ద్వారా తాము పోలీసుల మంటూ నమ్మిస్తూ బాధితులను భయపెట్టించి ఈ ముఠా డబ్బులు వసూలు చేస్తోందని పోలీసులు వెల్లడించారు. ఆ ముఠాకు బ్యాంకు ఖాతాలు సరఫరా చేస్తున్న జాఫర్ షరీఫ్, షారుఖ్‌ఖాన్‌లతో పాటు బ్యాంకు ఖాతాను అందించిన గోకుల్ మారుచల మూర్తిలను అరెస్ట్ చేశారు.

నకిలీ పట్టాలతో నిర్మాణ అనుమతులు

కొండాపూర్, ఫిబ్రవరి 24 : శేరిలింగంపల్లి మండల పరిధిలో నకిలీ పట్టాల బాగోతం బయటపడింది. గత ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన 58, 59 జీవోలో నకిలీ పట్టాలు సృష్టించి అక్రమార్కులు ప్రభుత్వ స్థలాలను కబ్జా చేశారు. నకిలీ పట్టాలను ఆసరాగా చూపుతూ జీహెచ్ఎంసీ భవన నిర్మాణ అనుమతులను పొంది, సదరు స్థలాల్లో భవన నిర్మాణాలు చేపట్టారు. తాజాగా గచ్చిబౌలి సర్వే నెంబర్ 134, 135, 136 లో ఖాళీ స్థలం కబ్జాకు గురికావడంతో 'జనం కోసం' అనే స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు పై విచారణ చేపట్టిన జీహెచ్ఎంసీ అధికారులు సదరు పట్టాల ద్రువీకరణ కోసం శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులను సంప్రదించారు. దీనిపై రెవెన్యూ అధికారులు పరిశీలన జరిపి, సదరు పట్టాలను రెవెన్యూ కార్యాలయం మంజూరు చేయలేదని, అవి నకిలీ పట్టాలని తేల్చారు. దీంతో నకిలీ పట్టాలను చూపి జీహెచ్ఎంసీ భవన నిర్మాణ అనుమతులు పొందిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి సర్కిల్ అధికారులు రాయదుర్గం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు పై శనివారం కేసు నమోదు చేసుకున్న రాయదుర్గం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నకిలీ పట్టాల బాగోతంలో నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

మద్యం మత్తులో నడిరోడ్డుపై వీరంగం

వెంగళరావునగర్, ఫిబ్రవరి 24: మద్యం మత్తులో నడిరోడ్డుపై వీరంగం చేసిన ఓ సినీ ఆర్టిస్టుపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. సినిమాల్లో మూవీ ఆర్టిస్ట్ గా పనిచేస్తున్న ఓ యువతి మందు తాగి ఆదివారం రాత్రి మధురానగర్‌లో రోడ్డుపై వెళ్తున్న చరణ్ అనే వ్యక్తిని దుర్భాషలాడింది. అటుగా వెళ్లే వారిని వదలకుండా విరుచుకుపడింది. సదరు మహిళను నియంత్రించేందుకు ప్రయత్నించిన పోలీసులను కూడా నానా మాటలంటూ వీరంగం సృష్టించింది. అడ్డుకునేందుకు యత్నించిన ఓ మహిళా హోంగార్డ్ పై కూడా దాడి చేసింది. దీంతో విసిగిపోయిన పోలీసులు సదరు మహిళ భర్తకు ఫోన్ చేసి పిలిపించారు. ఆమెను ఇంటికి తీసుకెళ్లాలని సూచించారు. ఆమెపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హైడ్రా ప్రజావాణిలో 46 ఫిర్యాదులు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 24(నమస్తే తెలంగాణ): పార్కులు, రహదారులు, ప్రజావసరాలకు ఉద్దేశించి పలు లేఔట్లలో కేటాయించిన స్థలాలను అక్కడి కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులే కబ్జా చేస్తున్నారంటూ హైడ్రా అధికారులకు పలువురు ఫిర్యాదు చేశారు. సోమవారం బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 46 ఫిర్యాదులు అందాయి. కాలనీ రహదారులను కూడా వదలకుండా ముందుకు జరిగి ప్రహరీలు నిర్మిస్తున్నారని, ప్రజావసరాల కోసం దాతలు ఇచ్చిన భూములను కూడా వదలడం లేదని ఇందుకు ఇందిరాపార్కు కబ్జాలే నిదర్శనమని స్థానికులు ఫిర్యాదు చేశారు. దాదాపు 76ఎకరాల ఇందిరా పార్కులో పింగళి వెంకట్రామిరెడ్డి విరాళంగా ఇచ్చిన భూమి కొంత ఉందని, విద్యుత్ సబ్‌స్టేషన్, చెత్త డంపింగ్ యార్డు, స్నో వరల్డ్‌కు ప్రభుత్వం కొంత భూమిని కేటాయించగా మిగతా భూమిని వ్యాపారులు కబ్జాచేస్తున్నారని ఇందిరాపార్క్ మార్నింగ్ వాకర్స్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని కీసర మండలం అహ్మద్‌గూడ గ్రామంలో ఓ రియల్ ఎస్టేట్ సంస్థ శ్మశానవాటికలో కొంత భాగంతో పాటు, నాలా బఫర్‌జోన్‌లో నిర్మాణాలు చేపట్టారని ఆ గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. శామీర్‌పేట మండలం అంతియాపల్లి గ్రామంలో చెట్టుకుంట చెరువును కబ్జా చేస్తున్నారని, చెరువును కాపాడాలని గ్రామప్రజలు హైడ్రాను కోరారు. దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్‌పల్లిలోని గ్రీన్‌హిల్స్ హౌజింగ్ కాలనీలోపార్కులు, పాఠశాలలు, కమ్యూనిటీ హాల్ కోసం కేటాయించిన స్థలాలు ప్లాట్లుగా మారుతున్నాయని అక్కడి నివాసితులు హైడ్రాను ఆశ్రయించారు. కాగా, ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్నప్పుడు ఆ సమస్యలకు సంబంధించిన అంశాలు కోర్టులో పెండింగ్‌లో ఉంటే ఆ వివరాలను ఫిర్యాదులో పేర్కొనాలని హైడ్రా అధికారులు సూచించారు.

2 రోజులు మద్యం షాపులు బంద్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ): ఈ నెల 27న జరిగే వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలోని భువనగిరి జోన్ పరిధిలో 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి 27వ తేదీన సాయంత్రం 4 గంటల వరకు మద్యం దుకాణాలను మూసేయాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి మద్యం అమ్మకాలు జరపకూడదని ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బార్‌లో కూర్చొని.. మ్యాచ్ బెట్టింగ్

బంజారాహిల్స్,ఫిబ్రవరి 24: భారత్, పాకిస్థాన్ మ్యాచ్ సందర్భంగా ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు పాల్పడిన వారిపై బంజారాహిల్స్, ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. వివరాల్లోకి వెళ్తే బంజారాహిల్స్ రోడ్ నెం 2లోని జవహర్‌నగర్‌కు చెందిన రెగేటి కిరణ్‌కుమార్(31) అనే వ్యక్తి ఆదివారం రాత్రి కృష్ణానగర్ ప్రధాన రహదారిపై ఉన్న ఓ బార్ అండ్ రెస్టారెంట్‌లో కూర్చుని ఆన్‌లైన్ ద్వారా భారత్– పాక్ మ్యాచ్‌పై బెట్టింగ్ నిర్వహిస్తున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మరో ఘటనలో ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ని ఓయూ కాలనీలో పాన్ షాపు నిర్వహిస్తున్న ఇమ్రాన్ బేగ్(34) అనే వ్యక్తి బెట్టింగ్స్ నిర్వహిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఓ యాప్ ద్వారా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ స్వీకరిస్తున్నట్లు నిందితుడు అంగీకరించాడు. ఈ మేరకు అతడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

వేసవి ఆరంభమైన నేపథ్యంలో నీటి ఎద్దడి తీవ్రమైన తరుణంలో సోమవారం తార్నాకలో ఓ ఇంటికి ట్యాంకర్ ద్వారా నీరు సరఫరా అవుతున్న దృశ్యం

ఈ కామర్స్ పేరుతో 'ఆన్‌లైన్' దోపిడీ

ఆక్సిజన్ సిలిండర్లకు అర్డర్ ఇస్తే రూ. 9.35 లక్షలు స్వాహా

సిటీబ్యూరో, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ): ఇటీవల చెంగిచర్లకు చెందిన ఒక సంస్థ నిర్వాహకుడు 200 ఖాళీ ఆక్సిజన్ సిలిండర్ల కోసం అన్ని వెబ్‌సైట్లలో ఆన్‌లైన్‌లో కొనేందుకు పరిశోధించాడు. ఇండియమార్ట్ వెబ్‌సైట్‌లో బల్క్‌లో విక్రయించే వారు ఎక్కువగా ఉంటారని అందులో వెతికాడు. అందులో పలువురు ఖాళీ సిలిండర్లు సరఫరా చేసే వాళ్లను పరిశీలించి చివరకు క్వాంటిక్ సొల్యూషన్స్ నిర్వాహకుడి కంపెనీ బెంగుళూర్‌లో ఉండడంతో ఆ సంస్థ నిర్వాహకుడు బాల సుబ్రమణ్యన్‌ను సంప్రదించాడు. దీంతో బాధితుడు 200 ఖాళీ సిలిండర్లకు సంబంధించిన కొటేషన్‌ను తీసుకున్నాడు. దీంతో ఇద్దరి మధ్య సిలిండర్ల పంపిణీకి ఒప్పందం జరిగింది. రూ.10,14,800కు ఇన్‌వాయిస్ రావడంతో అందులో రూ.9,35,000లను బాధితుడు అడ్వాన్స్‌గా చెల్లించి, సిలిండర్లను పంపించాలని కోరాడు. డబ్బు చెల్లించి 45 రోజులైనా సిలిండర్లు మాత్రం రాలేదు. దీంతో ఆ సంస్థ గూర్చి వాకబు చేశాడు, ఫోన్ నెంబర్లు స్విచాఫ్ ఉన్నాయి, దీంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఇలా ఈకామర్స్ వెబ్‌సైట్లలో అర్డర్లు పెట్టినా నేరగాళ్లు ఈజీగా బురిడీ కొట్టిస్తున్నారు. సాధారణంగా ఈకామర్స్ వెబ్‌సైట్లు ఒక ప్లాట్‌ఫామ్‌ను ఏర్పాటు చేసి అమ్మకందారులను, కొనుగోలుదారులను ఒక చోటకు చేర్చుతుంటాయి. తమ ప్లాట్‌ఫామ్‌పై అమ్మకాలు నిర్వహించే వారు నమ్మకంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా సైట్లపై ఉంటుంది. ఇలాంటి నమ్మకమైన ఈ కామర్స్ వెబ్‌సైట్ల లోను సైబర్‌నేరగాళ్లు చేరి నిండా ముంచేస్తున్నారు. ఇప్పుడు బల్క్‌లో ఎక్కడైనా వస్తువులు కొనాలంటే అన్ని విషయాలు ఆలోచించాల్సిన అవసరముంటుంది. ఇటీవల ఇలాంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. కాబట్టి ఆన్‌లైన్‌లో డబ్బులు పంపించేముందు సంబంధిత సంస్థలు తెలిసి ఉంటేనే లావాదేవీలు చేయాలని సైబర్ పోలీసులు సూచిస్తున్నారు.

చేతబడి నెపంతో స్నేహితుడి హత్య

మియాపూర్, ఫిబ్రవరి 24: తన కుటుంబం కష్టాల పాలవడానికి తన మిత్రుడు చేసిన చేతబడే కారణమని భావించిన ఓ వ్యక్తి అతడిని హత్య చేశాడు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ ఉదంతం పై మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్‌రావు సోమవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. చందానగర్లోని పాపిరెడ్డి కాలనీలో నివాసం ఉండే ఎండీ నసీర్(41) కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన ఎలక్ట్రీషియన్ ఫక్రుద్దీన్(28) కు నసీర్‌తో చిన్నప్పటి నుంచి స్నేహం ఉంది. ఇటీవల ఫక్రుద్దీన్ తండ్రి మొహీద్ బేగ్‌కు పక్షవాతం వచ్చింది. నెల రోజుల క్రితం జరిగిన చెల్లెలి నిశ్చితార్థం రద్దైంది. తల్లి ఆరోగ్యం కూడా పాడైంది. కాగా, చెల్లెలి నిశ్చితార్థానికి హాజరైన నసీర్.. మరో 15 రోజుల్లో నిశ్చితార్థం రద్దు అవుతుందంటూ చెప్పాడు. నసీర్ చెప్పినట్టే జరగడంతో ఫక్రుద్దీన్ అనుమానం బలపడింది. నసీర్ చేతబడి చేయడం వల్లనే ఇంట్లో ఇన్ని సమస్యలు వస్తున్నాయంటూ ఫక్రుద్దీన్ కోపం పెంచుకున్నాడు. ఈ విషయమై పలుమార్లు ఇద్దరూ గొడవ పడ్డారు. ఈ క్రమంలోనే.. ఎలాగైనా నసీర్‌ను చంపేయాలని ఫక్రుద్దీన్ నిర్ణయించుకున్నాడు. గత శుక్రవారం రాత్రి మరో నలుగురితో కలిసి నసీర్..ఫక్రుద్దీన్ ఇంటికి వెళ్లాడు. మాట్లాడుకుందామంటూ పిలిచి రాత్రి వేళ గోపీనగర్ చెరువు కట్ట వద్ద నసీర్‌పై కట్టెలతో దాడి చేశాడు. తనను కాపాడుకునే ప్రయత్నంలో నసీర్ పక్కనే ఉన్న గోపీనగర్ బస్తీవైపు పరిగెత్తగా కాలనీవాసులు నిందితులను అడ్డుకున్నారు. దీంతో ఫక్రుద్దీన్ వెంట వచ్చిన అలీ, బురాన్, కలీం, అజార్‌లు అక్కడి నుంచి పారిపోయారు. పరిణామాలకు భయపడిపోయిన ఫక్రుద్దీన్.. అప్పటికే అపస్మారక స్థితికి చేరుకున్న నసీర్‌ను బైకుపై ఎక్కించుకొని కొండాపూర్ ప్రభుత్వ దవాఖాన వద్ద వదిలేసి వెళ్లిపోయారు. గాయాలతో ఉన్న నసీర్‌ను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.ఈ హత్యలో పాల్గొన్న ప్రధాన నిందితుడు ఫక్రుద్దీన్, బురాన్, కలీంలను పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

మతిస్థిమితం లేని మహిళ పై లెంగిక దాడి ఇద్దరు నిందితుల అరెస్ట్

వివరాలు వెల్లడించిన మియాపూర్ ఏసీపీ

మియాపూర్, ఫిబ్రవరి 24: బస్ స్టాప్ వద్ద ఉన్న మతిస్థిమితం సరిగ్గా లేని ఓ మహిళను రేప్ చేసిన ఘటనలో మియాపూర్ పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సోమవారం మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్‌రావు మీడియా సమావేశంలో వెల్లడించారు. కూకట్‌పల్లికి చెందిన ఓ మహిళ(35)కు మతిస్థిమితం సరిగ్గా లేదు. ఈ నెల 21వ తేదిన మియాపూర్ క్రాస్ రోడ్డులోని బస్ స్టాప్ వద్ద ఉన్న సదరు మహిళను అర్ధరాత్రి దాటిన తర్వాత ఇద్దరు వ్యక్తులు స్కూటీపై వచ్చి బలవంతంగా ఎక్కించుకొని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు. కాగా సదరు మహిళను కిడ్నాప్ చేస్తుండగా ఈ విషయాన్ని గమనించిన ఓ క్యాబ్ డ్రైవర్ 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాడు. ఈ మేరకు కిడ్నాప్ కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మూడు గంటల ద్వారా ఐడిఏ బొల్లారం వద్ద ఆ మహిళను గుర్తించారు. కాగా, అమె కు మతిస్థిమితం సరిగ్గా లేనట్లు గుర్తించి, వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించారు. అమెపై లైంగిక దాడి జరిగినట్లు వైద్యులు ధృవీకరించడంతో పోలీసులు కిడ్నాప్, రేప్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టి ఇద్దరు నిందితులు పాత నేరస్థులు బాలకుమార్(25), మహేష్(24)లను అదుపులోకి తీసుకున్నారు.

పబ్‌లో.. మాజీ ప్రేయసిపై దాడి

బంజారాహిల్స్,ఫిబ్రవరి 24: తన స్నేహితులతో కలిసి పబ్‌లో పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటున్న యువతిపై మాజీ ప్రియుడు దాడికి పాల్పడ్డ ఘటన జూబ్లీహిల్స్ పో లీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. హఫీజ్‌బాబా నగర్‌కు చెందిన యువతి(25) కొంతకాలంగా క్రితం ఎండీ.అసఫ్ జానీ అనే వ్యక్తితో ప్రేమలో ఉండేది. అయితే అతడి ప్రవర్తన నచ్చకపోవడంతో పాటు వేధింపులు ఎక్కువ కావడంతో ఇద్దరూ విడిపోయారు. కాగా ఆదివారం రాత్రి జూబ్లీహిల్స్ రోడ్ నెం 10 లోని ఇల్యూషన్ పబ్‌లో తన స్నేహితులతో కలిసి యువతి పార్టీ చేసుకునేందుకు వచ్చింది. ఆమెను వెంబడిస్తూ వచ్చిన అసఫ్ జానీ దురుసుగా ప్రవర్తించడంతో పాటు పార్కింగ్‌లో గొడవకు దిగాడు. తీవ్ర అభ్యంతరకరమైన బాషలో ఆమెను దూషించడంతో పాటు విచక్షణా రహితంగా కొట్టాడు. అడ్డుకునేందుకు యత్నించిన యువతి స్నేహితురాళ్లపై కూడా చేయి చేసుకున్నాడు. ఈ మేరకు యువతి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అశ్వత్థ పత్రంపై మహాశివుడు

సనత్‌నగర్ జెక్ కాలనీకి చెందిన లీఫ్ కార్వింగ్ ఆర్టిస్ట్ వాణిరెడ్డి ఆకులను సందర్భోచితంగా వివిధ ఆకృతులుగా మలచడంలో దిట్ట. ముఖ్యంగా ఎండిపోయిన రావి ఆకులను కత్తిరించకుండా సున్నితంగా ట్రిమ్ చేస్తూ యోగాసనాలు, నృత్య భంగిమలు, ఎర్రకోటపై జాతీయ పతాకం, సూర్యనమస్కారాలు వంటి ఆకృతులను చూడముచ్చటగా తీర్చిదిద్దడం హాబీగా మలుచుకున్నారు. ఈ క్రమంలోనే బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రావి ఆకుపై ధ్యానం చేసుకుంటున్న శివుడి ఆకృతిని మలిచిన దృశ్యం

– అమీర్ పేట, ఫిబ్రవరి 24 :

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY

★శ్రీ శివ పంచాక్షరి పీఠం: శ్రీ రామశర్మ 40 సం॥ అనుభవం, విద్యా, వ్యాపారం, వివాహం, ఉద్యోగం, ఆరోగ్యం, ప్రేమవివాహం, రాజకీయం, రియల్ ఎస్టేట్ మొ॥ సమస్యలకు 100% పరిష్కారం. 7702139917. NT-327474

GOLD FINANCE



★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916 స్పాట్ క్యాష్. NT-330701

TOURS & TRAVELS

★09/03/25: 8 జ్యోతిర్లింగాలు, 4 ద్వారకలు, సముద్రంలో శివలింగాలు (గుజరాత్); షిర్డీ: 14రో, 23యా; *07/04: రామేశ్వరం, కన్యాకుమారి, అరుణాచలం 23యా, 10రో; *21/05 పూరి, కోణార్క్, గిరిజాదేవి 8రో, 11యా. భాస్కరరావు, Ph: 9848486847. NT-327495

OLD AGE HOME



★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329032

WATER PROOFING

★శ్రీ సాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: సీలింగ్, సైడ్‌వాల్స్, టెర్రస్, సీలింగ్, వాటర్ ట్యాంక్, సంపు, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజైనా 10 సంవత్సరాల వారంటీతో చేయబడును. 9948270898. NT-329018

PLOT FOR SALE

★HMDA Open Plots @ Kothur, 3 Km. to Banglore Highway. Farm Plots (3, 6, 9 Gunta) with Luxury Resort, Close to RRR, Near Tupran. Contact: 9908623214. NT-327471

★DTCP/RERA Approved ప్రీమియం గేటెడ్ కమ్యూనిటీ విల్లా ప్లాట్స్ 15 + ఎమినిటీస్ 40 ఎకరా.. లాంచింగ్ ఆఫర్ Rs. 9,999/-, చిన్న కందుకూరు, నియర్ యాదాద్రి. కాంటాక్ట్ నెంబర్: 6304274859. NT-326649

★ORR Exit No: 10, నాగోల్, పసుమాముల, తారామతిపేటకు దగ్గరలో HMDA, RERA Approved Plots గజం: 12,900/- మాత్రమే. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. Ph: 9392164556. NT-330575

★ఘటకేసర్ @ బొషాపూర్, AIIMS హాస్పిటల్ మరియు బీబీ నగర్ వద్ద HMDA Plots & కమర్షియల్ Plots గజం: 12,999/- రూపాయలకు కలవు. Ph: 9704695889. NT-330555

PLOT FOR SALE

★శ్రీశైలం హైవే ఫ్యూచర్ సిటీ, ఫార్మా డెవలప్‌మెంట్ చెందుతున్న హైవే దగ్గర 8 లక్షలకే 200 గజాల ప్లాట్. సంప్ర॥ 9396882299. NT-329051

TRAINING

★ఫోటోషాప్ ఉపయోగించి ఆల్బం డిజైన్ చేయడం నేర్చుకోండి. మీ ఇంటి వద్దనే ఉంటూ నెలకు 50 వేల నుండి లక్ష వరకు సంపాదించే వెడ్డింగ్ ఆల్బం డిజైనింగ్‌ను ఉపాధిగా చేసుకోండి. Ph: 9010292255. NT-329852

MULTIPLE EARNINGS

★Learn & Earn Training 4 Girls, Women, Boys, Men @ Your Free Time with Instant Profits in Gold, Currencies (All Countries), Lands (Flats, Villas, Shops, Hotels), Trading (O2C), SMS / Call: 8919835672. NT-327481

RENTAL

★Luxurious 2550 Sft. 3BHK Fully Furnished Flat for Rent @ Rd.No. 36, Near Metro Piller 1679, Jubilee Hills, 4 A/Cs, 4 Geysers, 2 Car Parkings. Ph: 9246157358, 9908768148. NT-330582

WANTED

★సొంత కారు ఉండి, HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883. NT-329207

WANTED SECURITY GUARDS

★అజీజ్ నగర్ సమీపాన ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు కావలెను. Q: 10th, Age: 18-45, జీతం: 14K + Food + వసతి. స్టేషన్ (లేదా) గ్రామ సర్పంచి నుండి క్లియరెన్స్ లెటర్ Must. M.J. మూర్తి, 9849079995, 9848503670. NT-327487

MACHINE FOR SALE

★M/s IndusInd Bank Ltd. Machine for Sale as is where condition through Open Auction Construction Equipment XCMG EX 215 Excavator - XUGA215BPPKA00305, Ph: 9959454269. NT-327039

CHANGE OF NAME

★I, DANDOTIKAR HEMA LATHA, W/o. Late Dandotikar Varah Avtar, Resident of H.No. 12-1-795, Asif Nagar, Hyderabad, Telangana-500 028. Changed My Name from KOYALKAR LATHA to DANDOTIKAR HEMA LATHA for all purposes. NT-327497

★I, I NAGESHWARA CHIRANJEEVI, S/o. I Rajalingeshwararama Brahmananda Chari, R/o. Ameenpur. Henceforth, My true & correct Name is INAVILLI NAGESHWARA CHIRANJEEVI. NT-329860

LOST

★I, UDAY MADAS, S/o. Eshwar Prakash Madas, R/o. H.No. 8-2-173, Pratap Nagar, Panjagutta, Hyderabad, T.G. I Lost My Original Passport No: K2564334, while Renovating House at Pratap Nagar, Panjagutta, pl. Contact: 9989699563. NT-329858

LOST

★I, SHAIK KHAJIPETA, S/o. Shahid Basha, R/o. H.No. 8-2-561/13, Road No. 7, Banjara Hills, Hyderabad, Telangana. That I Lost My Passport vide Passport No: B6719255, Date of Issue: 04/01/1924, Date of Renewal: 03/01/2034, Place of Issue: Hyderabad, while I was travelling from Banjara Hills Road No. 7, Opp. Meridian School to Hitech City I found that I was Lost My Passport from My Pocket on 19th February, 2025. I approached to Banjara Hills Police Station and for which Affidavit is required. NT-329859

★I, MIR MOOSA ALI, F/o. Syeda Fatima Kubra, R/o. 10-3-219/7/A, Vijay Nagar Colony, Hyd-57, would like to inform the general public that My Daughter have Lost her Passport bearing Number V4058098 during the process of Home Renovation. If anyone finds the document,